# సంబురంగా కవితక్క జన్మదిన వేడుకలు

**శామ్, మార్చి13(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క జన్మదినాన్ని పురస్కరించుకొని అధినాయకత్వం ఆదేశానుసారం టీబీజీకేస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఫిట్ కార్యదర్శిల అధ్యక్షతన అన్ని గనులు, ఓ.సి.పి, డిపార్ట్మెంట్లలో, సత్తుపల్లిలోని జే.వి.ఆర్ ఓ.సి.పి, కిష్టారం ఓ.సి.పి,లలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకోవడం, అలాగే పి.వి.కే-5 నందు కవితక్క పేరుమీద అర్చన చేయించడం జరిగింది. అనంతరం రామవరం టిబిజికేయస్ ఆఫీస్ నందు కేక్ కట్ చేసి అందరికీ ఇవ్వడమైనది. చెట్లు నాటడం జరిగింది. రజాక్ మాట్లాడుతూ కవితక్క గౌరవ అధ్యక్షురాలుగా సింగరేణి ఉద్యోగులకు రావలసిన ఎన్నో





హక్కులను సాధించి ఇవ్వడం జరిగింది. కోల్ ఇండియాలో లేని హక్కులు సింగరేణిలో అమలు అయ్యేలా చేయడం కవితక్కకే సాధ్యమైందని, కవితక్కపై వచ్చిన ఆరోపణలను ముక్తకంఠంగా అందరూ ఖండించడం జరిగింది. కవితక్కకు పూర్తి సంఘీభావంగా టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. వారు ఆయురారోగ్యా లతో, రానున్న రోజులలో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, వారికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా ద్వారా హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో 11 మెన్ కమిటీ సభ్యుడు కాపు కృష్ణ, సెంట్రల్ కమిటీ గుండ రాయలింగు, ట్రెజరర్ గొప్పు కుమార్, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎస్.కె గౌస్, ఎం.డి సత్తార్ పాష, శనిగరపు కుమార్, చెరిపల్లి నాగరాజు, కే.నట్రాజ్, సుద్దాల నర్సింగం, శేఖర్ బాబు, జి.ఏం కమిటీ వల్లాల శంకర్, నాయకులు బి.రవీందర్, వెజ్జాల శ్రీనివాస్, ఏం.కొమరయ్య, పి. ఆర్.సి.రెడ్డి, దుర్గ ప్రసాద్, చిరంజీవి, శ్రీమన్నారాయణ, మొహమ్మద్ జానీ, కోటేశ్వరరావు, అథార్, రమాకాంత్, అశోక్, యాకూబ్ సాబ్, హైదర్ అలీ, ఈశ్వర్,శంకర్, సందీప్, వల్లాల సాంబమూర్తి, శ్యాం బాబు, ఉస్మాన్, కోటేశ్వరరావు, కృష్ణ, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు,శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## గడల శ్రీనివాసరావు చిప్పకూడు తినడం ఖాయం

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, మార్చి13(కెరటం ప్రతినిధి)**

రాష్ట్రంలో అత్యంత అవినీతి అధికారిగా పేరు పొందిన రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు చిప్పకూడు తినడం ఖాయమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.సోమవారం రాఘవపురంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ హోదాలో ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి ఆదేశిస్తే పోటీచేస్తా అని ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు.ముఖ్యమంత్రికి తెలియకుండానే గడల తరచూ కొత్తగూ డెంలో పర్యటిస్తున్నారా... అని ప్రశ్నించారు.హెల్త్ డైరెక్టర్ హోదాలో ఉన్న ఒకవ్యక్తి శాసనసభకు పోటీ చేయాలనే ఉదేశ్యంతో ఇన్ని హెల్త్ క్యాంపులు,ఉద్యోగ మేళాను నిర్వహిస్తునప్పుడు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉన్నపళంగా ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని సూచించారు.కోవిడ్ సమయంలో పెద్ద ఎత్తున ఫార్మా కంపెనీల,ప్రైవేటు ఆసుపత్రిలతో కుమ్మక్కై అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించారని ఆరోపించారు.ఆ డబ్బులతో నియోజకవర్గ పరిధిలో పర్యటనలు, విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం చేస్తున్నారని అన్నారు.ఒక ప్రభుత్వ అధికారి అయి ఉండి ఇష్టారాజ్యంగా చేసుకుంటూ పోతా అని ఆయన భ్రమ పడుతున్నారని అన్ని రోజులు తన ఆటలు సాగుతాయనుకోవడం జరగదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వైద్య-ఆరోగ్య శాఖలను అత్యంత అవినీతిమయం చేసిన అధికారిగా గడల శ్రీనివాసరావు కి పేరు ఉందని,ఆయన హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరగడం.. అవినీతి,అక్రమాలకు బాధ్యుడైన గడల శ్రీనివాస్ జైలుకి వెళ్లడం,చిప్పకూడు తినడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు గుండేటి ఆదినారాయణ,కత్తి బాలకృష్ణ, నాగరాజు, తుడుం మహేష్,తాళ్ళూరి రాము,మురిపిటి చారిబాబు,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ నాయకులు ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు

**ఇన్ఫినిటీ ఫౌండేషన్, యూఎస్ఏ వ్యవస్థాపకుడు రాజీవ్ మల్హోత్రా**

**దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు వాటిని అధిగమించే మార్గాలపై అవగాహన**

**హైదరాబాద్, మార్చి13(కెరటం ప్రతినిధి)**

బ్రేకింగ్ ఇండియా, స్నేక్స్ ఇన్ ది గంగ వంటి పలు ప్రఖ్యాత పుస్తకాల రచయిత, పరిశోధకుడు, ఇన్ఫినిటీ ఫౌండేషన్, యూఎస్ఏ, వ్యవస్థాపకుడు, శ్రీ రాజీవ్ మల్హోత్ర మరియు ఇన్ఫినిటీ ఫౌండేషన్, ఇండియా ప్రెసిడెంట్, శ్రీమతి విజయ విశ్వనాథన్, భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు వాటిని ఎదుర్కొనే మార్గాలు వంటి పలు అంశాలపై ఈరోజు తాజ్ కృష్ణలో ప్రజ్ఞా భారతి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మీడియాతో ముచ్చటించారు. రాజీవ్ మల్హోత్రా మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో అధోగతి పరిస్థితి నెలకొని ఉన్నది, రాజకీయ నాయకులు ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు, వారికి స్వల్ప, శీఘ్ర సంచలనాలు కావాలి, నిర్మాణాత్మక దీర్ఘకాలిక ప్రణాళికలకు వారు ఇకపై ఓటు వేయరు, వారు గర్వించేలా చేసే కొన్ని ఆడంబరమైన ప్రకటనలను కోరుకుంటున్నారు. వారు మీకు ఓటు వేస్తారు మరియు అదే ఎక్కువ డిమాండ్ చేస్తూ ఉంటారు, అటువంటి దేశం నాశనం అవుతుంది. మనం చైనా వంటి దేశాన్ని ఎదుర్కొంటున్నాము, అక్కడి ప్రజలు తమ దేశం గురించి మరియు దాని సామర్థ్యాల గురించి అవగాహన కల్పిస్తున్నారు.